

క్లుప్తంగా

కలెక్టర్‌ను కలిసిన ఆర్‌డీఓ



హన్మకొండ అర్బన్: హనుమకొండ ఆర్‌డీఓగా బాధ్యతలు స్వీకరించిన రాథోడ్ రమేష్ బుధవారం కలెక్టర్ ప్రావీణ్యను మర్యాదపూర్వకంగా కలిసి మొక్క అందజేశారు. అనంతరం అదనపు కలెక్టర్ వెంకట్‌రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు.

ఆర్‌డీఓకు 108 ఉద్యోగుల సన్మానం

హనుమకొండ జిల్లా నూతన ఆర్డీఓగా బాధ్యతలు స్వీకరించిన రాథోడ్ రమేష్‌ను 108 ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు లకావత్ బాలాజీనాయక్, సభ్యులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయనకు పుష్పగుచ్ఛం అందించి సన్మానించారు.

బాధితులకు ఆర్థిక సాయం



కాజీపేట అర్బన్: శ్రీరాజరాజేశ్వరి ఆటో యూనియన్ ఆటో డ్రైవర్లు ఎనగుందుల సదానందం, మీరుబట్ల రమేష్ ఇటీవల మృతి చెందారు. ఈమేరకు బాధిత కుటుంబ సభ్యులకు ఆటో యూనియన్ ఆధ్వర్యంలో బుధవారం ఆర్థిక సాయం అందజేశారు. న్యూశాయంపేట ఆటో స్టాండ్ ఆవరణలో ఒక్కో కుటుంబానికి రూ.30 వేలతో పాటు నిత్యావసర సరుకులను అందజేశారు. కార్యక్రమంలో యూనియన్ అధ్యక్షుడు వేల్పుల సాంబమూర్తి, ఉపాధ్యక్షుడు బోళ్ల సునీల్, కోశాధికారి రాసమల్ల సురేష్, సత్యం, లక్ష్మణ్ పాల్గొన్నారు.

జీడబ్ల్యూఎంసీ సివిల్ కాంట్రాక్టర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఎన్నిక

వరంగల్: జీడబ్ల్యూఎంసీ సివిల్ కాంట్రాక్టర్స్ వెల్ఫేర్ అసోసియేషన్‌ను ఏర్పాటు చేసినట్లు అధ్యక్షుడు పూజరి శ్రీనివాస్ తెలిపారు. ప్రధాన కార్యదర్శిగా మిట్టపెల్లి రాజేందర్, గౌరవ అధ్యక్షుడిగా కొత్తగట్టు సుధాకర్, ముఖ్య సలహాదారులుగా గోల్కొండ సాంబయ్య, మూడెడ్ల సతీష్, సింగారపు బాబు, లీగల్ అడ్వైజర్‌గా ఎస్.రత్నం, ఉపాధ్యక్షులుగా రమేష్, డి.సోమయ్య, కోటేశ్వర్, మల్లయ్య, ఎల్లయ్య, కోశాధికారిగా సీహెచ్.మధుసూదన్, బి.సుధాకర్‌రెడ్డిని ఎన్నుకున్నట్లు వివరించారు.

ఉచిత శిక్షణ కరపత్రాల ఆవిష్కరణ

కాజీపేట: కాజీపేట 62వ డివిజన్ విక్టర్ ఐటీఐ ఆవరణలో భవన నిర్మాణ కార్మికుల పిల్లలకు ఉచిత శిక్షణ కరపత్రాలను బుధవారం ఆవిష్కరించారు. న్యాక్ ట్రైనింగ్ సెంటర్ నిర్వాహకుడు పి.అశోక్ కుమార్ ఆధ్వర్యంలో ల్యాండ్ సర్వేయర్ 3 నెలలు, ఎలక్ట్రికల్ హౌస్ వైరింగ్ 3 నెలలపాటు ఉచిత శిక్షణ దరఖాస్తుల వివరాలతో కూడిన కరపత్రాలను విడుదల చేసి పంపిణీ చేశారు. తెలంగాణ రాష్ట్ర భవన నిర్మాణ కార్మిక సంక్షేమ మండలి ఆధ్వర్యంలో జరగనున్న శిక్షణ వివరాలను ఏడీ అశోక్ కుమార్ వివరించారు. వివరాలకు 99636 11239 నంబర్‌కు సంప్రదించాలని కోరారు.

వీడియో జర్నలిస్ట్ రాజుకు నివాళి



నయీంనగర్: బ్రెయిన్ స్ట్రోక్ కారణంగా ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మంగళవారం మృతిచెందిన వీడియో జర్నలిస్ట్ కాగితోజు రాజు మృతదేహానికి గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్‌లో జర్నలిస్టులు బుధవారం సాయంత్రం నివాళులు అర్పించారు. బాధిత కుటుంబ సభ్యులకు ప్రెస్ క్లబ్ తరఫున అండగా ఉంటామని ప్రెస్ క్లబ్ బాధ్యులు భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో జర్నలిస్ట్ సంఘాల నాయకులు, జర్నలిస్టులు, తదితరులు పాల్గొన్నారు.

మార్కెట్‌లో దీపావళి హంగామా

- నగరంలో పండుగ సందడి
- భారీగా పెరిగిన సామగ్రి ధరలు
- అయినా తగ్గని డిమాండ్



కాజీపేటలో బాణసంచా అమ్మకాలు

కాజీపేట: నగరంలో దీపావళి సందడి మొదలైంది. సంబురాలను అంబరాన్నంటించేలా జరుపుకునేందుకు ప్రతిఒక్కరూ ఉత్సాహం చూపిస్తున్నారు. అందుకోసం తమకు కావాల్సిన వస్తువులను కొనుగోలు చేసేందుకు మార్కెట్ల వైపు పరుగులు పెడుతున్నారు. ఇప్పటికే పట్టణ పురవీధుల్లో దీపావళికి సంబంధించిన సామగ్రి విక్రయాలు మొదలయ్యాయి. ముఖ్యంగా కాజీపేట చౌరస్తా, సోమిడి రోడ్డు, బ్యాంక్‌గల్లీ, కూరగాయల మార్కెట్, బాపూజీనగర్ తదితర ప్రాంతాల్లో పండుగ వాతావరణం కనిపిస్తోంది. బాపూజీనగర్ కూరగాయల మార్కెట్‌లోని ఖాళీ షెడ్లలో దీపావళి బాణసంచా అమ్మకాలు జోరుగా సాగుతున్నాయి. దీపావళి ఉత్పత్తులకు డిమాండ్ పెరగడంతో అదే స్థాయిలోనూ ధరలు పెరిగాయి.

భారీగా పెరిగిన ధరలు

గతేడాదితో పోలిస్తే దీపావళికి అవసరమైన సామగ్రి ధరలు భారీగానే పెరిగాయి. పండుగ రోజున ఇళ్లలో వెలిగించుకునే ప్రమిదలు, కొవ్వొత్తుల ధరలు సామాన్యులను బెంబేలెత్తిస్తున్నాయి. మట్టితో తయారు చేసిన ప్రమిదలు వివిధ ఆకృతులకు అనుగుణంగా ధరలు పలుకుతున్నాయి. పండుగకు ఒక రోజే సమయం ఉండటంతో పిల్లలతో పాటు పెద్దలు టపాసుల కొనుగోలుకు పోటీ పడుతున్నారు.

ఆన్‌లైన్‌లో అమ్మకాలు

పండుగకు కావాల్సిన వస్తువులను ఇంటికి తెప్పించుకునేందుకు ఆన్‌లైన్ వైపే అధికశాతం మంది ఆసక్తి చూపుతున్నారు. దీపావళి పండుగకు కావాల్సిన వస్తువులను కొనుగోలు చేసేందుకు బయటకు వెళ్లి సమయం కేటాయించలేని వారు, యువత ఎక్కువగా ఆన్‌లైన్‌లో వస్తువులను కొనుగోలు చేస్తున్నారు. వివిధ కంపెనీలు తమ ఉత్పత్తులను విక్రయించేందుకు రకరకాల ఆఫర్లతో ముందుకు వస్తున్నాయి. ముఖ్యంగా స్టీల్, ప్లాస్టిక్, ఎలక్ట్రానిక్ పరికరాలకు సంబంధించిన దీపాలు, ప్రమిదలు ఆన్‌లైన్‌లో విక్రయానికి పెట్టారు. ఆయా కంపెనీలు ఆన్‌లైన్‌లో దీపావళికి సంబంధించిన సామగ్రిని 20 – 30 శాతం ఆఫర్లతో అందిస్తూ వినియోగదారులను ఆకట్టుకుంటున్నాయి.

ఉద్యోగులకు పదవీ విరమణ సహజం



ఉద్యోగులను సన్మానిస్తున్న మేయర్, తదితరులు



హసన్‌పర్తి: మాట్లాడుతున్న లలితాదేవి

వరంగల్: ఉద్యోగులకు పదవీ విరమణ సహజమని మేయర్ గుండు సుధారాణి అన్నారు. పదవీ విరమణ పొందుతున్న సూపరింటెండెంట్ ఇంజనీర్ రాజయ్య, వార్డ్ ఆఫీసర్ వై.నరసింహ, హెల్పర్ మీర్జా గౌస్‌బేగ్ సన్మాన కార్యక్రమాన్ని జీడబ్ల్యూఎంసీ కార్యాలయ ఆవరణలో బుధవారం ఏర్పాటు చేశారు. అదనపు కమిషనర్ జోనా, ఎస్ఈ ప్రవీణ్‌చంద్ర, ఇన్‌చార్జ్ సిటీ ప్లానర్ రవీందర్ రాడేకర్, డీఎఫ్ఓ శంకరలింగం, హెచ్ఓ రమేష్, జేఏసీ నాయకులు బొట్ల రమేష్, బాకం సంతోష్, రాజరపు భాస్కర్, గోల్కొండ శ్రీను పాల్గొన్నారు.

అసిస్టెంట్ పారా మెడికల్ ఆఫీసర్‌కు సన్మానం

హసన్‌పర్తి: ఉద్యోగికి పదవీ విరమణ సహజమని డీఎంహెచ్ఓ లలితా దేవి అన్నారు. 31 ఏళ్ల పాటు ఆరోగ్యశాఖలో అసిస్టెంట్ పారా మెడికల్ ఆఫీసర్‌గా విధులు నిర్వహించి పదవీ విరమణ పొందిన రౌతు బుచ్చినర్సయ్యను ఎర్రగట్టు గుట్ట కల్యాణ మండపంలో బుధవారం సన్మానించారు. కార్యక్రమంలో దళిత బహుజన ఫ్రంట్ రాష్ట్ర అధ్యక్షుడు రౌతు రమేష్‌కుమార్, తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధికి శాయశక్తులా కృషి



హసన్‌పర్తి: నియోజకవర్గాల అభివృద్ధికి శాయశక్తులా కృషి చేస్తామని పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి, వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్.నాగరాజు అన్నారు. రూ.6.8 కోట్లతో వడ్డెపల్లి చర్చి నుంచి ఉనికిచర్ల వైపునకు ఏర్పాటు సెంట్రల్ లైటింగ్ సిస్టంతో పాటు రోడ్డును ఎమ్మెల్యేలు బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అభివృద్ధి విషయంలో ఎక్కడా రాజీ పడేది లేదన్నారు. అభివృద్ధే ధ్యేయంగా ముందుకు సాగుతున్నట్లు వివరించారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు సిరంగి సునీల్‌కుమార్, గుగులోతు దివ్యారాణి, మాజీ కార్పొరేటర్ రాజునాయక్, కాంగ్రెస్ నాయకులు, స్థానిక కాలనీల అభివృద్ధి కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

రీయింబర్స్‌మెంట్ విడుదల చేయాలి



విద్యారణ్యపురి: విద్యార్థులకు ఫీజు రీయింబర్స్‌మెంట్ విడుదల చేసేవరకు పోరాడాలని ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి పుట్ట లక్ష్మణ్ పిలుపునిచ్చారు. హనుమకొండలోని ఏఐఎస్ఎఫ్ జిల్లా సమితి కార్యాలయంలో బుధవారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో విద్యారంగ సమస్యలు ఎక్కడవేసిన గొంగళి అక్కడే అన్నట్లుగా ఉందన్నారు. పదేళ్లపాటు విద్యారంగాన్ని బీఆర్ఎస్ ప్రభుత్వం భ్రష్టు పట్టించిందని విమర్శించారు. అధికారంలోనికి కాంగ్రెస్ వచ్చాక కూడా సమస్యలను పరిష్కరించడం లేదని వాపోయారు. సమావేశంలో ఏఐఎస్ఎఫ్ హనుమకొండ జిల్లా అధ్యక్షుడు ప్రణీత్‌గౌడ్, జిల్లా కార్యదర్శి బాషబోయిన సంతోష్, ఉపాధ్యక్షుడు వేల్పుల చరణ్, బాధ్యులు కుమార్, భానుప్రసాద్, కసరబోయిన రవితేజ, పవన్, వినయ్, రాజ్‌కుమార్, మాలోతు శ్రీనివాస్, లవన్‌కుమార్ పాల్గొన్నారు.

నిజాయితీగా సేవలందించిన అధికారులు



హన్మకొండ అర్బన్: హనుమకొండ కలెక్టరేట్‌లో ఏఓ సత్యనారాయణ, ఈ – సెక్షన్ సూపరింటెండెంట్ రుక్మిణి బాధ్యతాయుతంగా, నిజాయతీతో విధులు నిర్వర్తించారని హనుమకొండ కలెక్టర్ పి.ప్రావీణ్య ప్రశంసించారు. కలెక్టరేట్‌లోని కాన్ఫరెన్స్ హాల్‌లో పదవీ విరమణ పొందిన వారిని బుధవారం సన్మానించారు. ఈ సందర్భంగా కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ ఉద్యోగ విరమణ అనంతరం శేష జీవితంలో సంతోషంగా, ఆరోగ్యంగా ఉండాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో డీఆర్ఓ వైవీ.గణేష్, టీఎన్జీఓస్ జిల్లా అధ్యక్షుడు ఆకుల రాజేందర్, టీజీఓ రాష్ట్ర ఉపాధ్యక్షుడు జగన్మోహన్, ట్రెస్సా రాష్ట్ర నాయకుడు గనిపాక రాజ్‌కుమార్, జిల్లా అధ్యక్షుడు భాస్కర్, అధికారులు, తహసీల్దార్లు, రెవెన్యూ ఉద్యోగులు, కలెక్టరేట్ ఉద్యోగులు పాల్గొన్నారు.

సంక్షిప్తంగా

హోంగార్డులకు యూనిఫాం అందజేత

వరంగల్ క్రైం: వరంగల్ ట్రాఫిక్ విభాగంలో విధులు నిర్వర్తిస్తున్న హోంగార్డులకు ట్రాఫిక్ యూనిఫాంను వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్‌ఝా బుధవారం అందజేశారు. వరంగల్ ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ రామకృష్ణ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో సీపీ పాల్గొని సిబ్బంది యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. ట్రాఫిక్ సమస్యలతో పాటు వాహనదారులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా ట్రాఫిక్ హోంగార్డులు మరింతగా శ్రమించాలని సూచించారు. ట్రాఫిక్ ఏసీపీ సత్యనారాయణ పాల్గొన్నారు.

పీసీఐ సభ్యుడికి సన్మానం

కేయూ క్యాంపస్: కాకతీయ యూనివర్సిటీ ఫార్మసీ కళాశాల పూర్వ విద్యార్థి డాక్టర్ సుధీర్‌కుమార్ ఇటీవల ఫార్మసీ కౌన్సిల్ ఆఫ్ ఇండియా (పీసీఐ) సభ్యుడిగా ఎన్నికయ్యారు. ఈమేరకు కేయూలోని ఫార్మసీ కళాశాలలో సుధీర్‌కుమార్‌ను ఫార్మసీ కళాశాల డీన్ ప్రొఫెసర్ గాదె సమ్మయ్య, బోర్డు ఆఫ్ స్టడీస్ చైర్మన్ ప్రొఫెసర్ కృష్ణవేణి, ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ ఎన్.ప్రసాద్, సీనియర్ ప్రొఫెసర్ నర్సింహారెడ్డి, విద్యార్థులు బుధవారం సన్మానించారు. ఈ సందర్భంగా డీన్ సమ్మయ్య మాట్లాడుతూ డాక్టర్ సుధీర్ కుమార్ మెడికల్ రిప్రజెంటేటివ్‌గా, ఎగ్జిక్యూటివ్ మెడికల్ సర్వీస్, ప్రొడక్షన్ మేనేజర్‌గా పనిచేశారని గుర్తుచేశారు.40 పరిశోధనా పత్రాలు సమర్పించారని, క్లినికల్ ఫార్మసీ ప్రాక్టీస్ టెక్ట్ బుక్స్‌ను ప్రొఫెసర్ జనపరెడ్డి కృష్ణవేణి సహకారంతో సుధీర్ కుమార్ ప్రచురించారన్నారు. ఆయన అర్హతలను యూజీసీ గుర్తించి పీసీఐ మెంబర్‌గా అవకాశం కల్పించిందని పేర్కొన్నారు. ఫార్మసీ కళాశాల ప్రొఫెసర్ స్వరూపరాణి, డాక్టర్ సునీత, డాక్టర్ సంగీత కుమార్, డాక్టర్ ప్రియాంక, డాక్టర్ సూర్యనారాయణ పాల్గొన్నారు.

అసిస్టెంట్ ప్రొఫెసర్‌కు అభినందన

కేయూ క్యాంపస్: హనుమకొండలోని యూనివర్సిటీ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో బీఏ జర్నలిజం విభాగం అధిపతిగా, కాంట్రాక్టు అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా విధులు నిర్వర్తిస్తూ ఉద్యోగ విరమణ పొందిన డాక్టర్ ఆర్.ఆదిరెడ్డిని బుధవారం ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ జ్యోతి, అధ్యాపకులు బుధవారం సన్మానించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ జ్యోతి మాట్లాడుతూ బీఏ జర్నలిజం విభాగంలో అధ్యాపకుడిగా ఆదిరెడ్డి 23ఏళ్ల పాటు విద్యాపరమైన సేవలు అందించారని కొనియాడారు. కేయూ పాలక మండలి సభ్యులు డాక్టర్ చిర్ర రాజు, వైస్ ప్రిన్సిపాల్ పుల్లా రమేష్, ఫ్యాకల్టీ క్లబ్ చైర్మన్ డాక్టర్ కరుణాకర్, అధ్యాపకులు డాక్టర్ అంజన్‌రావు, ఫిరోజ్, కనకయ్య, సదాశివ్, శ్రీలత, సుచిరితపాల్, భవిత, శ్రీదేవి, శేషు, బొడిగ సతీష్, సాధు రాజేష్, జూల సత్యం, శ్రీనివాస్, ఉద్యోగులు పాల్గొన్నారు.

మెట్టుగుట్టపై ప్రత్యేక పూజలు

మడికొండ: మాస శివరాత్రిని పురస్కరించుకొని మెట్టు రామలింగేశ్వర స్వామి ఆలయంలో స్వామివారికి బుధవారం మహాన్యాస పూర్వక రుద్రాభిషేకం నిర్వహించారు. సీతారామచంద్రస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం యాగశాలలో గణపతి హోమం, రుద్ర హోమం, నిర్వహించారు. ఆలయ కార్యనిర్వహణాధికారి శేషు భారతి, చైర్మన్ పైడిపాల రఘుచందర్, అర్చకులు రాగిచేడు అభిలాష్‌శర్మ, పరాశరం విష్ణువర్ధనచార్యులు, సత్యనారాయణ శర్మ, మణిశర్మ, ధర్మకర్తలు బైరి రాజుగౌడ్, రొడ్డ దయాకర్, వస్కుల ఉమ, జ్ఞానేశ్వరి, దండిగం శ్రీనివాస్, భక్తులు సురేష్, భిక్షపతి, వెంకన్న పాల్గొన్నారు.

నియామకాలు నిలిపివేయాలి

కాశిబుగ్గ: ఎస్సీ వర్గీకరణ జరిగేంత వరకు ఉద్యోగ నియామకాలు నిలిపివేయాలని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు గోవింద్ నరేష్ డిమాండ్ చేశారు. ఉమ్మడి వరంగల్ జిల్లా ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీ నాయకుల సమావేశం క్రిస్టియన్ కాలనీలో బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ అమలుపై ఇచ్చిన మాటను సీఎం రేవంత్‌రెడ్డి నిలబెట్టుకోవాలని సూచించారు. నవంబర్ 16న మంద కృష్ణమాదిగ ధర్మయుద్ధ రథయాత్ర ప్రారంభమవుతుందని పేర్కొన్నారు. సమావేశంలో జిల్లా అధ్యక్షుడు రాజశేఖర్, మంద కుమార్, భిక్షపతి, దయాకర్, సూరన్న, సతీష్, మల్లేష్, రాజు, ఉదయ్, మహేందర్, ప్రణయ్, విజయ్, అనిల్ పాల్గొన్నారు.

పారిశుద్ధ్య కార్మికులకు చీరల పంపిణీ

హన్మకొండ చౌరస్తా: దీపావళి పండుగను పురస్కరించుకుని హనుమాన్‌నగర్ ఫేజ్ -1 కాలనీలో శ్రీసాయి స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో పారిశుద్ధ్య కార్మికులకు బుధవారం చీరలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సంస్థ అధ్యక్షుడు చల్లా వెంకటేశ్వర్‌రెడ్డి మాట్లాడుతూ సామాజిక బాధ్యతగా సొంత ఖర్చుతో కార్మికులకు చీరలు అందజేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు, స్థానికులు కుమార్‌రెడ్డి, మనోహర్, రాంబాబు, రఘుపతి, ఉదయ్‌కిరణ్, వెంకటేష్, రాజు తదితరులు పాల్గొన్నారు.

ఎన్ఎస్ఎస్ వలంటీర్ల శ్రమదానం

విద్యారణ్యపురి: హనుమకొండలోని కాకతీయ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ వలంటీర్లు దివాళి విత్ మై భారత్ అనే కార్యక్రమంలో భాగంగా హనుమకొండలోని కుమార్‌పల్లి, బాలసముద్రంలోని కూరగాయల మార్కెట్లలో బుధవారం శ్రమదానం చేశారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ రాజారెడ్డి మాట్లాడుతూ సామాజిక సేవతో సామాజికాభివృద్ధిలో భాగస్వాములు కావాలని ఎన్ఎస్ఎస్ వలంటీర్లను కోరారు. కేడీసీ ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ సురభి వినోద్‌రావు, మార్కెట్ల ఇన్‌చార్జ్‌లు ప్రసాద్, రమేష్, ధర్మారావు, వ్యాపారులు పాల్గొన్నారు.

రెగ్యులరైజ్ చేయాలి

కేయూ క్యాంపస్: రాష్ట్రంలోని అన్ని విశ్వవిద్యాలయాల్లో 1,445 మంది కాంట్రాక్టు అధ్యాపకులను రెగ్యులరైజ్ చేయాలని కోరారు. ఈమేరకు రాష్ట్ర విద్యాకమిషన్ చైర్మన్ ఆకునూరి మురళిని తెలంగాణ ఆల్ యూనివర్సిటీస్ కాంట్రాక్టు అధ్యాపకుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ రామేశ్వర్‌రావు, ప్రధాన కార్యదర్శి డాక్టర్ శ్రీధర్‌కుమార్ లోథ్, బాధ్యులు హైదరాబాద్‌లో బుధవారం కలిసి వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో ఉపాధ్యక్షుడు డాక్టర్ వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

బాలల సంక్షేమానికి కలిసి పనిచేయాలి

కాశిబుగ్గ: బాలల సంక్షేమం కోసం అన్ని స్వచ్ఛంద సంస్థలు కలిసి పనిచేయాలని డాన్‌బోస్కో డైరెక్టర్ ఫాదర్ జోషి పిలుపునిచ్చారు. శివనగర్‌లోని డాన్‌బోస్కో స్ట్రీట్ చిల్డ్రన్ హోమ్‌లో చైల్డ్ రైట్స్ సెలబ్రేషన్స్ వీక్ ప్రణాళిక సమావేశాన్ని బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చైల్డ్ రైట్స్ సెలబ్రేషన్స్ నవంబర్ 14 నుంచి 20వ తేదీ వరకు కొనసాగనున్నాయని తెలిపారు. అనంతరం వేడుకలకు సంబంధించిన వాల్‌పోస్టర్లను ఆవిష్కరించారు. కార్యక్రమంలో చైల్డ్ వెల్ఫేర్ కమిటీ చైర్‌పర్సన్ వసుధ, నాగమణి, మండల శ్రీరాములు, అనితారెడ్డి, పరికి సుధాకర్, డాన్‌బోస్కో అసిస్టెంట్ డైరెక్టర్ సంతోష్, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.

'జాజుల'తో కలిసి నడుస్తా

హన్మకొండ: బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్‌తో కలిసి నడుస్తానని తీగల ప్రదీప్ గౌడ్ తెలిపారు. హైదరాబాద్‌లో బుధవారం జరిగిన కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘంలో తీగల ప్రదీప్ గౌడ్ చేరారు. కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు బైరి రవికృష్ణ గౌడ్, ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షుడు వడ్లకొండ వేణుగోపాల్, నాయకులు మల్లయ్య, తాళ్ల సంపత్ పాల్గొన్నారు.

రైల్వే కార్మికుల సమస్యలపై ఉద్యమం

కాజీపేట రూరల్: రైల్వే కార్మికుల సమస్యల పరిష్కారానికి రైల్వే మజ్దూర్ యూనియన్ ఉద్యమిస్తోందని సౌత్ సెంట్రల్ రైల్వే మజ్దూర్ యూనియన్ సికింద్రాబాద్ డివిజన్ సెక్రటరీ పి.రవీందర్ అన్నారు. రైల్వే గుర్తింపు సంఘాల ఎన్నికల ప్రచారంలో భాగంగా కాజీపేట రైల్వే ఎలక్ట్రిక్ లోకోషెడ్‌లో ఈఎల్ఎస్ బ్రాంచ్ సెక్రటరీ నాయిని సదానందం అధ్యక్షతన నిర్వహించిన ఆత్మీయ సమ్మేళనంలో రైల్వే సీసీఎస్ డైరెక్టర్ డాక్టర్ డి.శ్రీనివాస్ యాదవ్, ఈఎల్ఎస్ బ్రాంచ్ చైర్మన్ ఎండీ.ఇబ్రహీం, ఆఫీస్ బేరర్లు పాల్గొన్నారు.

పేదల తరఫున కొట్లాడే పార్టీ బీఆర్ఎస్



ఖిలా వరంగల్: ప్రజా ప్రతిపక్షం, పేదల తరఫున కొట్లాడే ప్రతిపక్ష పార్టీ బీఆర్ఎస్ అని మాజీ ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ అన్నారు. విద్యుత్ చార్జీలు పెంచకుండా పోరాడి విజయం సాధించిన ఘనత కేటీఆర్‌కే దక్కుతుందని అన్నారు. ఈమేరకు వరంగల్ ఫోర్ట్‌రోడ్డు పెరకవాడలో పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి బుధవారం బాణసంచా కాల్చి, స్వీట్లు పంపిణీ చేశారు.

బీఆర్ఎస్ నాయకుల సంబురాలు

హసన్‌పర్తి: బీఆర్ఎస్ పార్టీ పోరాటాల వల్లే ప్రభుత్వం విద్యుత్ చార్జీల పెంపు ప్రయత్నాలను విరమించుకుందని ఆ పార్టీ మండల అధ్యక్షుడు బండి రజనీకుమార్ అన్నారు. ఈమేరకు బీఆర్ఎస్ ఆధ్వర్యంలో బుధవారం సంబురాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ డివిజన్ అధ్యక్షుడు పావుశెట్టి శ్రీధర్, ఆత్మ మాజీ చైర్మన్ కందుకూరి చంద్రమోహన్, నాయకులు దీకొండ భిక్షపతి, వల్లాల యాదగిరి, జన్ను కిషన్, ఇమ్మడి రాజేందర్, శ్రవణ్, మాజీ సర్పంచ్‌లు శరత్, కుమారస్వామి, పీఏసీఎస్ వైస్ చైర్మన్ మల్లారెడ్డి, పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.